క్లుప్తంగా

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన పైళ్ల సోమిరెడ్డిని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఆలయకమిటీ ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కలిసి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని అందజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పట్టణకమిటీ అధ్యక్షుడు భారత లవకుమార్, దేవాలయకమిటీ ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, భారత అంజనేయులు, కృష్ణ, పెండెం పాండు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని ప్యారారం గ్రామ పరిధిలో గల గద్దరాళ్ల తండాకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి నాయకులు మచ్చ శ్రీధర్ గౌడ్, చిమ్ముల సురేష్ రెడ్డి, భూక్యా మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగరాజు

అడ్డగూడూరు : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని మంగమ్మగూడెం గ్రామంలో గల గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ ,హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కలిగే తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో పలువురు ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30న మెగా జాబ్ మేళా

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం, కళాశాల ప్లేస్‌మెంట్ నిర్వాహకురాలు ఎస్.నాగమణి తెలిపారు. మంగళవారం మెగా జాబ్ మేళా కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. జాబ్‌మేళాలో సాఫ్ట్‌వేర్, బీపీఓ, ఆరోగ్యసేవలు, ఈ–కామర్స్, ఆర్థిక సేవల రంగాలకు సంబంధించి 15 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు.

స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ



వాటర్ బాటిళ్లు అందజేస్తున్న రాంజీ నాయక్

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరపున రాంజీనాయక్ మంగళవారం స్టీల్ వాటర్ బాటిళ్లు అందజేశారు. గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రారెడ్డి, ఏఎస్ఐ ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ విఠల్ నాయక్, రమేష్ నాయక్, సీతారామ్, మోహన్, గణపతి, గణేష్, హనుమంతు, వెంకటేష్, శ్రీకాంత్, బాలు, శివ, నరేష్ పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలపై మమకారం

- మోత్కూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థి, రిటైర్డ్ లెక్చరర్ వడ్డేపల్లి లక్ష్మీనర్సయ్య
- ఇప్పటివరకు రూ.7.2లక్షలతో మౌలిక వసతుల కల్పన



మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



పాఠశాలకు బహూకరించిన కుట్టు మిషన్లు

మోత్కూరు : విద్యాబుద్ధులు నేర్పి తన ఎదుగుదలకు కారణమైన పాఠశాలల అభివృద్ధికి తన వంతు సాయం అందించి పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు మోత్కూరు పట్టణానికి చెందిన వడ్డేపల్లి లక్ష్మీనర్సయ్య. 2010లో ఉద్యోగ విరమణ పొందిన నాటి నుంచి ఇప్పటివరకు తాను చదువుకున్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నాడు. చిన్నప్పుడు చదువుకున్న బడి, పుట్టిన ఊరు, కన్న వారిని మర్చిపోతున్న ఈ రోజుల్లో కొన్నేళ్లుగా తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషిచేస్తున్న లక్ష్మీనర్సయ్యను పలువురు ప్రశంసిస్తున్నారు.

చదువుకున్న బడిని మరువని వైనం..

మోత్కూరు పట్టణానికి చెందిన వడ్డేపల్లి లక్ష్మీనర్సయ్య స్థానిక అంగడిబజార్ ప్రాథమిక పాఠశాలలో 1964–69 సంవత్సరంలో 1 నుండి 5వ తరగతి వరకు చదువుకున్నారు. 1969–74 వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివారు. 1983లో ఉపాధ్యాయుడిగా ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరి సుమారు 15 ఏళ్ల పాటు అక్కడే పని చేశారు. పదోన్నతిపై 1998లో మహబూబ్‌నగర్ జిల్లా కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశారు. 2005లో ఆలేరు జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చారు. 2010లో పదోన్నతిపై రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేసి అదే సంవత్సరంలో పదవీ విరమణ పొందారు. అనంతరం తనకు చదువు నేర్పిన పాఠశాలలను మరువకుండా తన తల్లిదండ్రులు వడ్డేపల్లి లక్ష్మమ్మ, ముత్తులింగం జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. అంగడీబజార్ ప్రాథమిక పాఠశాలలో రూ.2.8 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.4.4 లక్షలు ఖర్చు చేసి పలు మౌలిక వసతులు కల్పించారు. తాను చదువుకున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు చదువకుంటున్న విద్యార్థులు వసతులు లేక ఇబ్బందులు పడకూడదనే పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని వడ్డెపల్లి లక్ష్మీనర్సయ్య తెలుపుతున్నాడు.

అంగడిబజార్ ప్రాథమిక పాఠశాలలో కల్పించిన వసతులు..

- విద్యార్థుల దాహం తీర్చడం కోసం 80 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయించారు.
- 0.5 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటారు సెట్‌ను ఇప్పించారు.
- మైక్ సెట్‌ను పాఠశాలకు బహూకరించారు.
- డిజిటల్ బోధన కోసం ఎల్ఈడీ టీవీని బహూకరించారు.
- విద్యార్థులకు టై, బెల్టులు, నోట్ బుక్స్ అందజేస్తున్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

- పాఠశాలలోని గ్రంథాలయానికి 352 రకాల పుస్తకాలు అందజేశారు.
- పుస్తకాలు భద్రపరచడానికి నాలుగు అల్మారాలు, మూడు పెద్ద టేబుల్స్, ఒక బీరువా అందజేశారు.
- బాలికల కోసం 10 కుట్టు మిషన్లు, కుట్టు మిషన్ టేబుల్ బహూకరించారు.
- పాఠశాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయించారు.

సంతోషంగా ఉంది



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలనదే నా లక్ష్యం. అందుకే విద్యార్థులకు కావాల్సి న కనీస వసతులు కల్పించడం సంతోషంగా ఉంది.

– వడ్డేపల్లి లక్ష్మీనర్సయ్య, రిటైర్డ్ లెక్చరర్

ఆదర్శంగా నిలుస్తున్నారు



పూర్వ విద్యార్థి వడ్డెపల్లి లక్ష్మీనర్సయ్య పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులు, గ్రంథాలయానికి ఇచ్చిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

– తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులపై ప్రేమ లేదన్నారు. ప్రజలకు ప్రతి హామీని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, రిక్కల సత్తిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేష్, ముప్పిడి శ్రీనివాస్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొత్త పర్వతాలు, బోరెం ప్రకాష్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహ, ఎంఎస్ గౌడ్, వల్లందాసు సతీష్, రిక్కల బాలకృష్ణారెడ్డి, గంజి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఈ నెల 31, ఫిబ్రవరి 1న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, దుబ్బాక జగన్, తీగుల శ్రీనివాస్, శివాని, శుభ, పావని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

చౌటుప్పల్ : ఈ నెల 25, 26 తేదీల్లో కర్ణాటక రాష్ట్రంలోని మల్లేశ్వరంలో జరిగిన జాతీయ తైక్వాండో పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన పట్టణ కేంద్రానికి చెందిన సాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులను మంగళవారం ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథకుమార్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నందగిరి సాయి, ఇన్‌స్ట్రక్టర్లు రుషికేష్, హేమంత్, గిరి, ప్రణీత్ పాల్గొన్నారు.

కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

గుండాల : సంక్షేమ పథకాల అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాల కోసం ఎదురు చూస్తున్న వారికి నిరాశే మిగిలిందన్నారు.ఆయన వెంట ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, టి.అంజయ్య, బత్తిని భిక్షం, ఖలీల్ పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



క్యాలెండర్ విడుదల చేస్తున్న డీటీఓ సాయికృష్ణ, పట్టణ, ట్రాఫిక్ సీఐలు రమేష్, కృష్ణ

యాదగిరిగుట్ట: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీటీఓ సాయికృష్ణ, పట్టణ సీఐ రమేష్, ట్రాఫిక్ సీఐ కృష్ణ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలన్నారు. యాదగిరిగుట్ట క్షేత్రంపై ఆటోలు నిలుపుకునే విధంగా ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. యాదగిరి కొండ ఎక్కే సమయంలో బస్సులకు అడ్డం రాకుండా ఆటోలు నడపాలన్నారు. మద్యం సేవించి ఆటోలను కొండపైకి తీసుకెళ్లొద్దని సూచించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌తో కూడిన క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఇమ్రాన్, అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై రాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనతో మరింత విజ్ఞానం



రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

భువనగిరి : వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులకు క్షేత్రస్థాయి పరిశీలనతో మరింత విజ్ఞానం లభిస్తుందని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్‌కుమార్, మధుశేఖర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాలకు చెందిన 38 మంది విద్యార్థినులు మంగళవారం గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చందుపట్ల, కూనూరు, అనాజీపురం, తాజ్‌పూర్ గ్రామాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏరువాక ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నుంచి 4నెలల పాటు గ్రామాల్లో పర్యటించి వ్యవసాయ అనుబంధ విషయాలపై అవగాహన చేసుకుని రైతులకు సాగు పంటలపై అధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రమ్య, ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, అభ్యుదయ రైతు కంచి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రచారం



ఆత్మకూరు(ఎం) : సింగారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన వేల గొంతులు– లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని టి. రేపాక, సింగారం గ్రామంలో డప్పు ప్రదర్శన విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందుల లింగస్వామి, ఏనూతల రాము లు, కనకయ్య, రామచంద్రు, మత్స్యగిరి, సిరిపురం శ్రీను, జ్యోతి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలి

వలిగొండ : భువనగిరిలో ఈ నెల 31న నిర్వహించనున్న వేల గొంతులు– లక్ష డప్పుల సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చేరుకున్న కళాకారుల యాత్రకు ఆయన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. డప్పు ప్రదర్శనకు మందకృష్ణ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బదానయ్య, మీసాల గణేష్, కాటసాని శంకర్, ఎర్ర సూర్యం, శ్రీను, రఘు, వెంకటేష్, బాలయ్య, శ్రీకాంత్, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం



కరాటే బెల్టులు సాధించిన విద్యార్థులు

మోత్కూరు : ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని స్టాండర్డ్ షిటూరియో గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు అన్నారు. మంగళవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటేతో శారీరక దారుఢ్యం, క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. అనంతరం గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన వారికి బ్రౌన్, గ్రీన్, ఆరెంజ్ బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, ఇన్‌స్ట్రక్టర్ కనుకు రాజు, చొల్లేటి నరేష్, పులకరం నిఖిల్, ఊర మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడంపై హర్షం

చౌటుప్పల్ : మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచంద్రం, నాయకులు బద్రి లింగయ్య, చింతల సాయిలు, కట్టెల లింగస్వామి, బొడ్డు శ్రావణ్, చీమకండ్ల శ్రీనివాస్, శంకర్, యాదగిరి, శ్రీధర్, బన్నీ, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన వ్యక్తి మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్ల నర్సింగ్‌రావు, మాయ దశరథ, చందుపట్ల వెంకటేశ్వరరావు, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పట్నం శ్రీను, శ్యాంసుందర్‌రెడ్డి, వైజయంతి, ఉడుత భాస్కర్, సుర్వి శ్రీనివాస్, డీఎల్ఎన్ , మేడి కోటేష్, నీలం రమేష్, నల్లమాస సుమ, జనగాం నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా అమలు చేయాలని కోరుతూ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ జోక్యం లేకుండా జనాభా దమాషా ప్రకారం గ్రామాల్లో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. అప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఉప సర్పంచ్ ల ఫోరమ్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు మహా ధర్నాకు తరలివెళ్లిన నాయకులు



కొత్తగూడెం వద్ద కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు మహాధర్నాకు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. మండల శివారులోని కొత్తగూడెం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బందారపు లక్ష్మణ్, సామ రవీందర్‌రెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, నోముల మాధవరెడ్డి, పగిళ్ల రాంరెడ్డి, ఐతరాజు భిక్షపతి, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, రంగ విశ్వనాథం, వెంకట్ రెడ్డి, సిద్దగోని లింగస్వామి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లో తలపెట్టిన రైతు ధర్నాకు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య, కోరె భిక్షపతి, పంజాల వెంకటేష్, యాస కవిత, సోలిపురం అరుణ, దేవరపల్లి ప్రవీన్, నాతి రాజు పాల్గొన్నారు.

కోక భిక్షంకు శివాని ఆర్ట్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న కోక భిక్షం

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షంకు శివాని ఆర్ట్స్ అవార్డు లభించింది. మంగళవారం హైదరాబాద్‌లో శివాని ఆర్ట్స్ వ్యాస కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు శివాని ఆర్ట్స్ సంస్థ స్వచ్ఛంద సామాజిక సేవకుడిగా తనను గుర్తించి అవార్డు అందజేశారని తెలిపారు.

నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బసవలింగేశ్వరకాలనీలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఇళ్ల కోల్పోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరుతూ బాధితులు మంగళవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో చింతకింది కిరణ్, బైరు జంగయ్య, బొడిగె లింగం ఉన్నారు.

ఫిబ్రవరి 2నుంచి క్రికెట్ పోటీలు

ఆత్మకూరు(ఎం):మండలంలోని కూరెల్ల గ్రామంలో కూరెళ్ల క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 2 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు కిక్రెట్ పోటీల నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9502940038, 8886971288 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

రాజాపేట : మండలంలోని రేణికుంట వాగు నుంచి తరలిపోతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ కన్స్యూమర్ రైట్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొడ్డుల నగేష్ మంగళవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రం అందజేశారు. నిత్యం వాగునుండిచి ఇసుక అక్రమ రవాణా చేయడంతో భూగర్భ జలాలు అడుగంటి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో అర్హులైన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సీపీఎం నాయకుడు కవిడే సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గుంట భూమి లేని నిజమైన రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ. 12 వేలు రూపాయల అందించాలన్నారు.

పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులపై అవగాహన ఉండాలి

వలిగొండ : పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన ఉండాలని మండల పశువైద్యాధికారి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో మంగళవారం పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. చూడి పరీక్షలు నిర్వహించి, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్, రేఖ, మల్లేశం, ఉపేందర్, వెంకటరమణ గోపాలమిత్రులు బిక్షం, సురేందర్, స్వామీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో డీలక్స్ బస్సులు నిలపాలి



మాట్లాడుతున్న పసుపునూరి వీరేశం

ఆలేరురూరల్ : ఆలేరులో డీలక్స్ బస్సులు నిలపాలని ఆలేరు అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరులో డీలక్స్ బస్సులు నిలపే విధంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరువ చూపాలన్నారు. ఈ సమావేశంలో రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, నంద గంగేష్, అశోక్ సత్యం, బాంబే రవి పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన పలువురు చేనేత కార్మికులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలని, త్రిప్ట పథకాన్ని అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. మంత్రిని కలిసినవారిలో చేనేత కార్మికుల సంఘం నాయకులు గర్దాసు బాలయ్య,కమ్మర్తకు మురళి, గుడుక ఉప్పలయ్య, కందగట్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.